

సోన్ : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మామడలో..



దిలావర్‌పూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

# బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- నిర్మల్‌లో కుల సంఘాలతో సమావేశం
- మరో సారి అండగా ఉంటామంటున్న సంఘ సభ్యులు
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- విస్తృతంగా నాయకుల ప్రచారం



నర్సాపూర్(జీ) : ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న నాయకులు



సోన్ : బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, నవంబర్ 5 : నిర్మల్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, అందరూ బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవార్‌పేట్ కాలనీలోని మోచీ సంఘం సభ్యులు, నాయుడివాడ హనుమాన్ గుడి వద్ద సర్వకుల సంఘం సమావేశం, సోమక్షత్రియ సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశానికి మంత్రి హాజరయ్యారు. తిరుమల గార్డెన్‌లో ఆటో యూనియన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి చేసిన పార్టీలకే ప్రజలు పట్టం కట్టాలని ప్రజలకు సూచించారు. ప్రజలను మోసం చేసిన పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో సహరా యూత్ సభ్యులు పార్టీలో చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ, అప్పాల మహేశ్, మారుగొండ నరేందర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

సోన్, నవంబర్ 5 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామానికి చెందిన దాదాపు 40 మంది, కడ్తాల్ గ్రామానికి చెందిన హిందూ సేన యూత్ సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్యనా రాయణ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కోరారు. జడ్పీటీసీ జీవన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సునీతా ప్రకాశ్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బర్మ గంగదాస్, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా సోన్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఇంటిం టికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వినోద్, నాయకులు శానం గంగాధర్, దాసరి శ్రీనివాస్, ప్రసాద్, దాసరి రాజేశ్వర్, జగన్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 5 : నిర్మల్‌లోని సోఫీనగర్‌కు చెందిన నరేశ్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, నియోజకవర్గంలో మంత్రి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.

### మామడలో నేతల ప్రచారం.

మామడ, నవంబర్ 5 : మండల కేంద్రంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ మాజీ చైర్మన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి మాట్లా డారు. మరోసారి కారు గుర్తుకు ఓటు మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. సర్పంచ్ హన్మగౌడ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, ఉప సర్పంచ్ కళావతి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకం అశోక్, అలీం, పాషా, బీ నరేశ్, బట్టు రమేశ్, ఫసీ, మహేందర్ తదితరులు ఉన్నారు.

### దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, నవంబర్ 5 : దిలావర్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ తరుపున ఇంటింటికీ తిరుగుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ మండల నాయకులు పాల్దె అనిల్, దనే రవి, కోడే నవీన్, సప్పల రవి, నంద, ముత్యం, కుంట గంగాధర్, మండల కోఆప్షన్ సభ్యులు అన్వర్‌ఖాన్, ఆనంద్‌రావు పటేల్, రాథోడ్ అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అర్లి గ్రామంలో..

నర్సాపూర్(జీ), నవంబర్ 5 : మండలంలోని అర్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్ పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి జీ విఠల్ రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని తూర్పాటి వెంకటేశ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, నాయకులు పోతారెడ్డి, మురళి, సాగర్, పోశెట్టి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక నిఘా ఉంచాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రేయాస్, ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు కేఎం శ్రేయాస్

నిర్మల్ టౌన్, నవంబర్ 5 : ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నిర్మల్ జిల్లాలో ఆయా పార్టీల అభ్యర్థులు చేసే ఖర్చుపై నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రేయాస్, ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల వ్యయ ఖర్చు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో నిర్మల్, ఖానాపూర్, ముథోల్ మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఆయా పార్టీల అభ్యర్థుల ఖర్చు వివరాలను జిల్లాలో నియమించిన ప్రత్యేక బృందాలు అకౌంటింగ్ టీమ్‌తో పరిశీలన చేయాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు నిర్వహిస్తున్న ప్రచారం, ర్యాలీలు, సమావేశాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సామగ్రిపై ఎప్పటికప్పుడు లెక్కలు వేసుకోవాలని సూచిం చారు. ప్రతి రోజూ దినపత్రికల్ల వచ్చే పెయిడ్ యాడ్స్‌పై ప్రత్యేక దృష్టిపె ట్టాలన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా అక్రమ మద్యం, డబ్బు రవాణాపై తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థులు రూ. 40లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయవద్దని, ఎన్నికల నిబంధన ఉందన్నారు. నిర్మల్ జిల్లాలో అన్ని మండలాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు ప్రతి రోఐ అభ్యర్థుల వెంట షాడో నిఘా పెట్టాలన్నారు. ఆన్‌లైన్ లావాదేవీలపై దృష్టి పెట్టాలన్నారు. నిర్మల్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అభ్యర్థుల ప్రచార శైలిపై ప్రత్యేక దృష్టిపెట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను సందర్శించి అడ్వటైజ్, పెయిడ్ యాడ్స్, సీ విజిల్ తదితర నంబర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# బెల్టుషాపుల్లో మద్యం బాటిళ్ల పట్టివేత



సోన్ : మద్యం బాటిళ్లతో ఎస్ఐ రవీందర్

సోన్, నవంబర్ 5 : మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని రెండు బెల్టు షాపుల్లో దాదాపు రూ. 40వేల అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను పట్టుకున్నట్లు ఎస్ఐ సంతోషం రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 36 లీటర్ల మద్యం బాటిళ్లను జప్తు చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈయన వెంట కానిస్టేబుల్ భీమేశ్, తదితరులున్నారు.

### గుడుంబా అమ్మితే కఠిన చర్యలు

నర్సాపూర్(జీ), నవంబర్ 5 : మండలంలోని బూర్గుపెల్లి గ్రామానికి చెందిన జాదవ్ మంగీలాల్ ఇంటిలో గుడుంబా తయారీకి ఉపయోగించే రూ. 1660ల విలువైన 20 కిలోల 700 గ్రా. నల్ల బెల్లం పోలీసులు పట్టుకున్నారు. గుడుంబా తయారు చేసినా, నిలువ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# మార్కండేయ పద్మశాలీ నూతన కార్యవర్గం

సోన్, నవంబర్ 5 : సోన్ మండల కేంద్రంలో ఆదివారం మార్కండేయ పద్మశాలీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఓరుగంటి ఓంప్రకాశ్, క్యాషియర్‌గా బీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ నర్సయ్య, మేస్త్రీగా ఓరగంటి నర్సయ్యను ఎన్నుకున్నారు. ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.